జగనన్న పాలనలో రైతన్నకు భరోసా


కొప్పర్రు రైతు భరోసా కేంద్రం


లిఖితపూడి రైతు భరోసా కేంద్రం.


తూర్పుతాళ్లు-2 రైతు భరోసా కేంద్రం

- రైతు చెంతకే సేవలను అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు
- గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న వైనం

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం దండగ అనే రోజులు నుంచి ప్రస్తుత ప్రభుత్వంలో వ్యవసాయం పండుగలా చేసుకునే రోజులు వచ్చాయి. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యంగా రైతన్నలకు సాగుపై భరోసానిస్తూ రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. ఒక్కో భవనం రూ.21.80 లక్షల వ్యయంతో నరసాపురం మండలంలో 21, మొగల్తూరు మండలంలో 19 గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గ్రామాల్లోనే అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ రైతు భరోసా కేంద్రాల వల్ల మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు తదితర అవసరాలన్నీ తీరుతున్నాయి. రైతులు ఆర్బీకేలకు వెళ్లి తమ అవసరాలను చెబితే చాలు పనులు వెంటనే జరుగుతున్నాయి. ఆర్బీకేల ద్వారా రైతులకు నాణ్యమైన సేవలు, తమ పల్లెల్లోనే అందుతున్నాయి. – నరసాపురం రూరల్


లక్ష్మణేశ్వరం-1 రైతు భరోసా కేంద్రం


నవరసపురం రైతు భరోసా కేంద్రం


సారవ రైతు భరోసా కేంద్రం


వేములదీవి ఈస్ట్ రైతు భరోసా కేంద్రం


చిట్టవరం రైతు భరోసా కేంద్రం

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీని గెలిపించాలి


నక్కావారిపేటలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కృష్ణంరాజు

మొగల్తూరు: నరసాపురం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు కుమారుడు శ్రీ కృష్ణంరాజు ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం మొగల్తూరు పంచాయతీలోని నక్కావారిపేట, ఇంజేటివారిపేట, గోగులమ్మ పేట తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు మళ్లీ అందాలంటే రాబోయే ఎన్నికల్లో తండ్రి ముదునూరి ప్రసాదరాజుకు ఒక ఓటు, పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు మరో ఓటును ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, నాయకులు పడవల సత్యనారాయణ, కొల్లాబత్తుల రవికుమార్, బొక్కా నాగరాజు, కోడెళ్ళి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీని శనివారం లెక్కించగా సుమారు 64 రోజుల కాలానికి గాను రూ.14,63,735ల ఆదాయం లభించినట్లు ఈఓ డి.రామకృష్ణంరాజు తెలిపారు. ఈ లెక్కింపులో దేవదాయ, ధర్మదాయ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరావు, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత న్యాయ సాయం


ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస్

నరసాపురం: ఆర్థిక స్థోమతలేని ఖైదీలకు మండల న్యాయసేధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని నియమించి న్యాయ సహాయం అందిస్తుందని నరసాపురం అదనపు సివిల్ జడ్జి కె.శ్రీనివాస్ చెప్పారు. శనివారం ఆయన నరసాపురం సబ్ జైలును తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. సబ్‌జైలులో అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. ఖైదీలకు శుభ్రమైన ఆహారం అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాలు చేసి జైలుకు రావడం మంచి పద్ధతి కాదన్నారు. ఎవరైనా ఖైదీలు బెయిల్ కోసం న్యాయవాదిని నియమించుకునే స్థితిలో లేకపోతే న్యాయవాదిని నియమిస్తామని చెప్పారు. జైలు సూపరిడెంట్ టి.అప్పారావు, ఉచిత న్యాయవాది కె.శిరీష తదితరులు ఉన్నారు.

23న ప్రత్యేక సదస్సు

నరసాపురం: అఖిల భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో సంక్షోభంలో భారత ఆర్థిక, రాజకీయ మూలాలు అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేసినట్టు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పూర్ణిళ్ల శ్రీనివాస్ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు పరకాల ప్రభాకర్, ఐలు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు దిగుపాటి రాజగోపాల్ పాల్గొనే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పోడూరు: పోడూరులోని 33/11 కేవీ, కొమ్ముచిక్కాలలోని 33/11కేవీ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతులు, 33కేవీ విద్యుత్‌లైన్, 11కేవీ ఫీడర్ లైన్‌ల మరమ్మతులు, ట్రీకటింగ్ పనుల కారణంగా ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఈఈ బి.సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటనల విడుదల చేశారు. పోడూరు, కవిటం, వేగండి, వేడంగిపాలెం, మట్టపర్రు, జగన్నాథపురం, పండితవిల్లూరు, తూర్పుపాలెం, మినిమించిలిపాడు, కొమ్ముచిక్కాల, పి.పోలవరం, వాలమర్రు, కాపవరం గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేములదీవి వెంకన్నకు ప్రత్యేకాలంకరణ



నరసాపురం రూరల్: మండలంలోని కాపుల కొడప గ్రామంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని శ్రీరాముని రూపంలో అలంకరించారు. శనివారం వేంకటేశ్వరునికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ పూజారి పెద్దింటి అరుణ్‌కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు.

24న పాలకొల్లులో గుడాల గోపి నామినేషన్

యలమంచిలి: ఈ నెల 24న తను వేసే నామినేషన్ కార్యక్రమానికి వచ్చే ప్రజలతో పాలకొల్లు నియోజకవర్గంలో ఫ్యాన్ గాలి తుఫాన్ సృష్టిస్తుందని అందరికీ తెలుస్తుందని పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. మేడపాడు గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు ఇంటి వద్ద శనివారం జరిగిన వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ కార్యక్రమంతోనే మన పార్టీ గెలుపు సంకేతాలను ప్రత్యర్థులకు పంపుదామన్నారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఓటరుకి వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా గెలుపే ప్రధానంగా పనిచేస్తే విజయం వరిస్తుందన్నారు. పాలకొల్లు ఎమ్మెల్యేగా తనను, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని గోపి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభ సాయి వెంకట నరసింహారావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కర రావు, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్, వైస్ ఎంపీపీలు గొల్లపల్లి శ్రీనివాసరావు, కొప్పాడి శ్రీనుబాబు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు వినుకొండ రవి, గుబ్బల వేణు, బోనం బులివెంకన్న, చల్లా విశ్వేశ్వరరావు, చివటపు నాగేశ్వరరావు, చిలుకూరి సుబ్బారావు చౌదరి, కవురు గోపి తదితరులు పాల్గొన్నారు.


మేడపాడులో మాట్లాడుతున్న పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు


అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సభలో విద్యార్థులతో విజయసారథి

పాలకొల్లు సెంట్రల్: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బంది అందించే సేవలు అభినందనీయమని పట్టణ మునిసిపల్ కమిషనర్ బి.విజయసారథి కొనియాడారు. శనివారం అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ విజయసారథి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు కంగారులో ఏదో ఒకటి చేసేయాలనే ఉద్దేశంతో మరింత నష్టానికి కారకులవుతుంటారని అన్నారు. సమయస్ఫూర్తితో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టాన్ని కూడా తగ్గించవచ్చన్నారు. అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ ద్వారా అనేక సూచనలు చేస్తున్నారని వాటిపై ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండడం వల్ల ప్రమాదాలు జరగకుండా నివారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీఎన్నార్ కళాశాల అధ్యాపకుడు జి.రామ్మోహనరావు, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి వైవీ జానకిరామ్ పాల్గొన్నారు.

టీడీపీకి షాక్ ఇస్తున్న తమ్ముళ్లు


తూర్పుపాలెంలో శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు టీడీపీకి వరుసగా షాక్ నిస్తున్నారు. నిన్నగాక మొన్న టీడీపీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు కుడిపూడి సూర్యనారాయణ(సూరిపండు), టీడీపీ పంచాయతీ మాజీ సభ్యురాలు కుడిపూడి అమరావతి, టీడీపీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ సమన్వయ కమిటీ సభ్యుడు కుడిపూడి త్రిమూర్తులు, కుడిపూడి శ్రీరాములు, పెనుగొండకు చెందిన టీడీపీ నాయకులు కుడిపూడి గిరిధర్, కుడిపూడి ప్రసాద్‌లు షాక్ నివ్వగా, ఇప్పుడు పెనుగొండ మారెమ్మగూడేనికి చెందిన యువకులు తెలుగుదేశం పార్టీకి షాక్ నిచ్చారు. పెనుగొండ మండల ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, ఖండవల్లి బాబూరావు, చెవ్వేటి రాజు, తానేటి రాంబాబు, రాపాక చిట్టిబాబుల ఆధ్వర్యంలో పెనుగొండకు చెందిన మందనాగరాజు, చెవ్వేటి చిట్టు, చెవ్వేటి అభికుమార్, మంద విక్కి, తానేటి వంశీ, ఖండవల్లి స్వరాజ్, ఖండవల్లి రాజ్‌కుమార్, కంకిపాటి రవిలు తూర్పుపాలెంలోని కార్యాలయంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి


మొగల్తూరు ప్రభుత్వాస్పత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ డి.మహేశ్వరరావు

మొగల్తూరు: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా డాక్టర్లు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డి.మహేశ్వరరావు సూచించారు. శనివారం మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రికార్డులు పరిశీలించి డాక్టర్లు లక్ష్మీ పార్వతి, ఒ.దినేష్‌లతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, రోగులకు మందులు అందుబాటులో ఉంటున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం స్థానిక నెంబర్-1 సచివాలయ పరిధిలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందజేశారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

పెనుగొండ: సిద్ధాంతం వశిష్ట గోదావరి తీరాన కొలువైన శ్రీ కవేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ 16,207 వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కనుమూరి జానకి రామరాజు తెలిపారు. శనివారం దేవస్థాన అధికారి మన్నే శ్రీనివాస్ పర్యవేక్షణలో హుండీ ఆదాయం లెక్కించగా, 13 వారాలకు గానూ ఆదాయం వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో బొక్క సత్యం, కనుగుర్తి వెంకటరమణ, వంగూరి భాస్కర్, వెలవలపల్లి వెంకట సాయి కృష్ణ పాల్గొన్నారు.

బాలుడి వైద్యానికి ఆర్థిక సహాయం

యలమంచిలి: మండలంలోని కాంభొట్లపాలెం గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలుడు కేతల దుర్గారావు ప్రమాదవశాత్తూ కింద పడిపోవడంతో చెయ్యి విరిగింది. రోజువారీ కూలీ అయిన దుర్గారావు తండ్రి సత్యనారాయణ తన కుమారుడికి వైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేక గుంపర్రు పంచాయతీ కడిమిపుంతకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, కారుణ్య వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ తుంగా నాగేశ్వరరావును కలిసి తన దుస్థితిని వివరించాడు. వెంటనే స్పందించిన నాగేశ్వరరావు దుర్గారావు వైద్యానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సహాయం చేసిన నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ పాలనే భరోసా

సంక్షేమ పాలనే తమ గెలుపునకు భరోసానిస్తున్నాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు చెబుతున్నారు. శనివారం నరసాపురం ఎమ్మెల్యే ప్రసాదరాజు, ఆచంట ఎమ్మెల్యే శ్రీరంగానాథరాజు, పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల గోపి గ్రామాల్లో ఉత్సాహం ప్రచారం నిర్వహించారు. ప్రసాదరాజు వేములదీవి వెస్ట్‌లో ప్రచారం చేయగా, గుడాలా గోపి పెనుమదం గ్రామంలో, నత్తారామేశ్వరంలో గరువులో చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు ఆగకుండా అందాలంటే వైఎస్సార్ సీపీకి ఓటెయ్యాలని కోరారు.

– సాక్షి నెట్ వర్క్


వేములదీవి వెస్ట్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రసాదరాజు


పెనుమదంలో ఓట్లు అభ్యర్థిస్తున్న గుడాల గోపి


నత్తారామేశ్వరంలో మహిళకు నమస్కరిస్తున్న శ్రీరంగనాథరాజు


పెనుమదంలో మహిళలను ఓట్లు అడుగుతున్న గుడాల గోపి